రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం



విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందిస్తున్న యూత్‌కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**కొడంగల్,ఫిబ్రవరి 11ప్రభాతవార్త** విద్యార్థుల్లో ఆత్మరక్షణ పెంపొందించేందుకు కరాటే ఎంతో తోడ్పడు తుందని యూత్‌కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు అన్నారు.ఆదివారం కొడంగల్ పట్టణంలో కరాటే బుడోఖాన్ శిక్షణ పొందిన 40 మంది విద్యార్థులకు సర్టిఫికేట్‌లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులకు చదువు ఒక్కటే సరిపోదని,వారు ఆపదలో ఉన్న సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమన్నారు.కరాటే నేర్చుకోవడంతో విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తుందన్నారు.కార్యక్రమంలో కరాటే మాస్టర్ వెంకటయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కొడంగల్,ఫిబ్రవరి 11ప్రభాతవార్త** విశ్వజననీ శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కొడంగల్ పట్టణంలో ఆర్యవైశ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పట్టణంలోని నగరేశ్వర ఆలయంలో నగరేశ్వరస్వామి వారికి అభిషేక పూజలు,అమ్మవారికి విశేష అలం కరణలతో కుంకుమ అర్చన,సభాపతి విశ్వనాథ శాస్త్రీ అద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,కొడంగల్ ఆర్యవైశ్య సంఘం అద్యక్షులు ఆకుల ప్రవీణ్‌కుమార్, మహిళా సంఘం అద్యక్షులు కట్కం స్వప్న,వాసవిక్లబ్ అద్యక్షులు కట్కం రాఘవేందర్,సెక్రటరీ నందారం రాము,కోషాధికారి మెతుకు సాయి కిశోర్,సంఘం ప్రతినిధులు కొత్త ఎల్లయ్య,పూరి శేఖర్,చిదిరి వీరేష్,కట్కం అంజనేయులు, మనోజ్‌కుమార్ పూజలు నిర్వహించారు.



గురుకుల పాఠశాలలో పరిస్థితులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

## గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** స్థానిక కొత్తగడి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో 300మంది విద్యార్థులు జాండీస్ సోకి అస్వస్థతకు గురైనట్లు తెలిసిన వెంటనే గత మూడు రోజులుగా వైద్యశాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. జిలాన్లకలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజున కొత్తగాడి గురుకుల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిస్థిలను పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ,విద్యా ర్థులతో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎవ్వరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి అవసరమైన టెస్టులు,వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాండీస్ కారణంగా కొంతమంది విద్యార్థులు అస్వస్థకు గురైన ట్లు తెలుపుతూ, చాలా మంది విద్యార్థులు ఆరోగ్యం మెరుగు పడిందని అందులో 61 మంది చికిత్సల అనంతరం వారు తమ ఇండ్లకు వెళ్లినట్లు తెలిపారు.మరో 2 మంది విద్యార్థులు కడపు సమస్యలు ఉన్న వారికి వైద్య శాఖ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. మిగతా విద్యార్థులు అందరూ కోలుకున్నట్లు తెలియజేశారు. పాఠశాలలో స్వచ్ఛమైన తాగునీరు ,మరుగుదోడ్లు,పరిసరాల పరిశుభ్రత పట్ల మున్సిపల్ వైద్యశాఖల ఆధ్వర్యంలో తక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం అందరూ విద్యార్థుల ఆరోగ్యం నిలకడగా ఉందని,ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అపర్ణ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యువతలో క్రీడాస్ఫూర్తి అవసరం
### ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



కప్ అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** యువతలో క్రీడాస్ఫూర్తి అవసరమని తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి అన్నారు. ఆటల్లో గెలుపోటములు సహజమని, అన్నింటినీ సమానంగా స్వీకరిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సూచించారు. ఆదివారం బషీరాబాద్ మండలం బాబూనాయక్ తండాలో బీఎంఆర్ ప్రీమియర్ లీగ్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌కు ఎమ్మెల్యే మనోహర్, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, అజయ్ ప్రసాద్ తదితరులు హాజరైనారు. విన్నర్, రన్నరప్‌గా నిలిచిన జట్లకు కప్‌లు అందజేశారు. అంతేకాకుండా తన వ్యక్తిగతంగా రూ.25 వేల బహుమానం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో జాతీయ భావాన్ని, స్నేహపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతాయని అన్నారు. యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చని గుర్తు చేశారు. దేశం కోసం, రాష్ట్ర అభ్యున్నతి కోసం యువత పాటు పడాలని సూచించారు. చెడుమార్గాలకు దూరంగ ఉండాలని హితవు పలికారు. శారీరక దారుఢ్యానికి నిత్యం కసరత్తు చేయాలని తెలిపారు. క్రికెట్ మాత్రమే కాకుండా అథ్లెటిక్స్, గేమ్స్‌లోనూ రాణించాలని సూచించారు. తాండూరులో పెద్ద క్రీడా మైదానం కోసం స్థల పరిశీలన చేస్తామని హామీ ఇచ్చారు.

## మహనీయులను నిత్యం స్మరించుకోవాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** బుద్దుడు, మహాత్మా జ్యోతిరావుపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, మాన్యవర్ కాన్షీరాంల ఆలోచన విధానంతోనే దేశానికి విముక్తి కల్గిస్తుందని ఎంఆర్‌పీఎస్–టిఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చిలుకమారి గణేశ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 148వ వారం నిత్యపూల మాల కార్యక్రమం నిర్వహించారు.

# విద్యుత్‌శాఖలో అక్రమ వసూళ్ళు !

**కిందిస్థాయి సిబ్బంది చేతివాటం !**
**ప్రతి పనికి డబ్బులు ఇవ్వవలసిందే !**
**నిరూపయోగంగా ఉన్న వైర్లను అమ్ముకుంటున్న వైనం**
**ఉన్నతాధికారులు దృష్టిసారించి చర్యలు చేపట్టాలి**



అక్రమ కనెక్షన్ దృశ్యం

**పెద్దేముల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టడు అనే సామేత విద్యుత్‌శాఖలో నెల కొంది. విద్యుత్‌శాఖలో కొందరు కింది స్థాయి సిబ్బంది చేతివాటానికి అలవాటుపడ్డారు. ప్రతి పనికి ఎంతో కొంతైన ముట్టజెప్పనిదే పనులు కావడంలేదు. పోలాల వద్ద ఉన్న విద్యుత్ వైర్లను దొంగిలించి అవసరమున్న చోట రైతులకు అమ్ముతున్నారు. దీంతో రైతులు, వినియోగదారులు తీవ్ర అందోళన వ్యక్తంచేస్తున్నారు. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్, రుక్మాపూర్, రెగొండి, కొండాపూర్, మదనంతాపూర్, ఖానాపూర్ తదితర గ్రామాలలో కొందరు కిందిస్థాయి విద్యుత్ సిబ్బంది అక్రమాలకు పాల్పడుతు అందినంత దోచుకుంటున్నారు. మీటరు లేని ఇండ్లకు మీటర్లు పెడతామని వినియోగదారుల వద్ద డబ్బులు తీసుకొని ఇంటికి మీటరు పెట్టకుండా వారి వద్ద నెల నెల బిల్లులు వసూలు చేసుకుంటున్నారు. అదే కాకుండా పొలాలలోని బోరు బావుల వద్ద ఇదే తంతు కొనసాగిస్తున్నారు. గ్రామాలలోని లోని కరెంటు తీగలు అక్కడక్కడ కిందికి వేలాడుతుండటంతో చెరుకు లారీలు వెళ్ళడానికి ఇబ్బందులు తప్పడంలేదు. లారీలు వెళ్ళె సమయంలో ఎల్‌సి అవసరమవుతుండటంతో ఎల్‌సి ఇవ్వడానికి చివరకు వారిని కూడా వదలకుండా వారి వద్ద నుంచి వసూళ్ళకు పాల్పడుతు కొత్త తెర లేపుతున్నారు. వినియోగదారుల నుంచి బలవంతంగా వసూళ్ళకు పాల్పడుతూ వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. డబ్బులు ఇవ్వకుంటే వారి ఇంటికి, బోరు బావికి కనెక్షన్ కట్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. సిబ్బందికి అవసరమైనప్పుడు ఎల్‌సి తీసుకొని నిరుపయోగంగా ఉన్న కరెంటు స్థంబాల వద్ద గల వైర్లను దొంగిలించి సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు, వినియోగదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి వసూళ్ళకు పాల్పడుతున్న విద్యుత్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని,లేనిచో మంబాపూర్ ప్రధాన చౌరాస్తాలో రాస్తారోకో నిర్వహించి ధర్నా చేపడుతామని హెచ్చరించారు.

# చేవెళ్ల గడ్డపై కాషాయం జెండా ఎగరేస్తాం



మాట్లాడుతున్న బీజేపీ నేతలు

**బీజేపీ సీనియర్ నేతల ధీమా**
**బీసీలకు పార్టీలో సముచిత స్థానం : పైలెట్ నరేష్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ హ్యాట్రిక్ విజయం ఖాయమని బీజేపీ సీనియర్ నేతలు స్పష్టం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ స్థానంపై కాషాయం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం తాండూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు పైలెట్ నరేష్ మహారాజ్, నూతనంగా జిల్లా కమిటీలో చోటు దక్కించుకున్న ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బాలి శివకుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జహీర్ అబ్బాస్, జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్, ఓబీసీ అధ్యక్షుడు బొప్పి శ్రీహరి, పట్టణ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, జిల్లా నాయకుడు బంట్వారం భద్రేశ్వర్ మాట్లాడారు. బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ఎంపీ స్థానాన్ని గెలిపించడం ఖాయమని నరేష్ అన్నారు. బీసీలకు ప్రాధాన్యత కల్పించే ఏకైక పార్టీ బీజేపీయేనని స్పష్టం చేశారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనకు ఇవ్వడం వల్ల తమ క్యాడర్‌లో అసహనం నెలకొన్నా అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహించామని అన్నారు. బీజేపీ అభ్యర్థి లేకపోవడం వల్ల నిరుత్సాహ పడినా ఈ ఎన్నికల్లో మాత్రం నూతనోత్సాహంతో పని చేస్తామని తెలిపారు. పీఎం మోడీ చేపడుతున్న కార్యక్రమా లు, పథకాలు, అభివృద్ధి పట్ల ప్రజలు ఆకర్శితులవుతున్నారని గుర్తు చేశారు. అయోధ్యలో రామాలయం నిర్మించి భక్తుల్లో విశ్వాసం నింపారని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంత వరకు తాము ప్రజల్లోకి వెళ్లి సమస్యలపై పోరాడతామని తెలిపారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే బిల్డింగ్ నిర్మాణానికి ఇసుక ఎక్కడి నుంచి తెచ్చారో లెక్కలు తేల్చాలని త్వరలో సీఎం రేవంత్‌రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. బీఆర్‌ఎస్ మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి, ఆయన సతీమణి సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల మనోహర్‌రెడ్డి పరిస్థితి అయోమయంగా మారుతుందని నరేష్ మహారాజ్ వ్యాఖ్యానించారు. కృష్ణ ముదిరాజ్, బాలి శివకుమార్, సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ తాండూరులో నేషనల్ హైవే పనుల్లో జరిగిన అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని గుర్తు చేశారు. రోడ్డు విస్తరణలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కేంద్రంలోని తమ ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేస్తామని స్పష్టం చేశారు. రైళ్లలో వసతుల కొరతపై ఢిల్లీకి వెళ్లి మంత్రిని కలుస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తామన్నారు. చిలుకవాగు అక్రమాలపైనా, లోకల్ సమస్యలపైనా రాజీలేని పోరాటం చేస్తామని వారు తెలిపారు.

# మత రాజకీయాలు దేశానికి నష్టం

**ప్రైవేట్ కార్పొరేట్లకు దోచిపెడుతున్న నరేంద్రమోడీ ప్రభుత్వం**
**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

**చేవెళ్ల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** భారతదేశంలో లౌకిక రాజ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది ఇలాంటి భారతదేశంలో బీజేపీ మత రాజకీయాలను చేస్తూ దేశ ప్రజల మధ్యలో విద్వేశాలను రెచ్చగొడుతుందని, భారతదేశ సంపదను దేశంలోని స్వదేశీ కార్పొరేటర్లకు విదేశీ కార్పొరేట్లకు దోచిపెడుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య విమర్శించారు. చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడ గ్రామంలో మండల సహాయ కార్యదర్శి ఎండి. మక్బుల్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మతతత్వం పెరిగిపోయిందన్నారు. దళిత, ముస్లీం మహిళలపై దాడులు, హత్యలు జరిగాయని తెలిపారు. భారత స్వాతంత్ర్య అనంతరం ఏనాడు ఇలాంటి మతతత్వం లేదని ఆయన గుర్తుచేశారు. దేశానికి కావాల్సింది మతం కాదని మనుషులంతా సమానంగా జీవించే హక్కులు కావాలని దానిని ప్రభుత్వాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉంది కానీ నరేంద్రమోడీ అధికారంలోరి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను మానవ హక్కులను కాలరాస్తూ సంపన్న వర్గాలకు అనుకూలంగా చట్టాలను సవరించడం దుర్మర్గమైన చర్య అని మండిపడ్డారు. అనంతరం గ్రామశాఖ నూతన కమిటిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. గ్రామశాఖ కార్యదర్శిగా కృష్ణయ్య, సహాయ కార్యదర్శి అంజయ్య, సభ్యులుగా ఇమాము, బాలయ్య, రఫీ,నాగేష్, జంగయ్య, మల్లేస్‌లను ఏకగ్రీంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి, ఎఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్‌గౌడ్, ఎఐటియూసి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, బికెఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య,మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, మండల అధ్యక్షుడు శివ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలు

## కెఎల్‌ఆర్ సమక్షంలో బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాసంక్షేమ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలి**

**మహేశ్వరం ఫిబ్రవరి11 ( పభాతవార్త)** మహేశ్వరం మండలం సిరిగిరిపురం, గంగారం గ్రామంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ సీనియర్‌నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి స్థానిక నియోజకవర్గం ఇంచార్జీ నాయకుడు మాజీ శాసన సభ్యుడు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అదివారం సిరిగిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఇంద్రకంటి నర్సింహ్మాగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు కొమరయ్య,మునావత్ పాండునాయక్, అద్వర్యంలో ఇంద్రకంటి వెంకటేశ్‌గౌడ్, కుండె కన్నయ్య,బండ నర్సింహ్మా,కొత్తమాస్ ప్రభాకర్, కొత్తమాస్‌మురళి,ఇంద్రకంటి శేఖర్, తడకల సామేల్, తడకల వెంకయ్య, పాలమూరు నర్సింహ్మా,చిట్టి శ్రీకాంత్,ఇంద్రకంటి మల్లేశ్‌గౌడ్,డి వినయ్,బి పవన్, జి సురేశ్, జి యాదగిరి,అచ్చునాయక్ కాంగ్రెస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్‌ముదిరాజ్,అల్లె కుమార్,ఎపూరి నర్సింహ్మా,నందిగామ అంజయ్య, సిరిగిరిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల సోమేశ్, గండికోట శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.గద్దగూటి జంగయ్యముదిరాజ్,పి తిరుపతయ్య పాల్గోన్నారు. ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండలంలోని ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు సాగాలని ఆయన కోరారు. రానున్న పార్లమెంటు, గ్రామ ప ంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పనిచేయడానికి కృషి చేయా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నా అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్క కార్యకర్త భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ప్రభుత్వ పరంగా ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ముందుండి పనిచేస్తానని ఆయన అన్నారు.

## దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

**రాష్ట్ర ఎఐటీయూసీ కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి

**చేవెళ్ల,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధును విజయవంతం చేయాలని రాష్ట్ర ఎఐటీయూసీ కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లా ఎఐటీయూసీ కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఐటీయూసీ కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి హాజరై మాట్లాడుతూ... కేంద్ర బీజేపీ కార్పోరేట్ మతతత్వ విధానాలను దిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీటు ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపియన్ చేయాలన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందును పూర్తిగా విజయవంతం చేయాలని ఆయన కార్మికులకు, కర్షకులకు, రైతులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయిన రైతాంగ కార్మికవర్గ ప్రజలకు సమస్యలను పరిష్కరించలేదని సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు మోడీ ప్రభుత్వం ఇవ్వలేదని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించలేదని పేదరికం పెరిగిపోతుందన్నారు. పేదరికం తగ్గించడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని, కనీస వేతనాలు లేక కార్మికుల బ్రతుకులు చల్లా చెదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐకెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం,సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, నర్సింలు, అంజయ్య, వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు జె.అంజయ్య, ఆనందం, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌కు మెడికల్ కళాశాల మంజూరీ పట్ల హర్షం

**కొడంగల్,ఫిబ్రవరి 11ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్‌కు మహర్దశ పట్టనుంది.గతంలో వెనుకబడిన ప్రాంతంగా పేరొందిన కొడంగల్ అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కనుంది. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి కావడంతో ఈ ప్రాంతం అభివృద్ధిలో పరుగులు పెట్టనుంది.రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన మొదట్లోనే నియోజకవర్గంలోని కోస్గిలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరీ చేస్తు ప్రభుత్వం జీవో జారీ చేయడం జరిగింది.మరోపక్క కొడంగల్– నారాయణపేట ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ఒకే చెప్పడంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేశారు.మరోపక్క నియోజకవర్గంలో బీటీ రోడ్లు మంజూరీ చేస్తు రెండు రోజుల క్రితం ప్రభుత్వం నిధులు మంజూరీ చేయడం జరిగింది.మెడికల్ కళాశాలలో మెడికల్,నర్సింగ్, ఫిజియోథరెఫీ,ప్యారామెడికల్ సీట్లు కేటాయిస్తు ప్రభుత్వం శనివారం జీఓ జారీ చేయడం జరిగింది.అంతేగాక కొడంగల్‌లో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడంతో మెరుగైన వైద్య సేవలు అందే అవకాశాలు ఉన్నాయి.ప్రస్తుతం కొడంగల్‌కు మెడికల్ కళాశాల మంజూరీ చేస్తు ప్రభుత్వం జీవో,6ను జారీ చేయడం పట్ల ఈ ప్రాంత యువకులు,విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రారంభమైన వంశీచందర్‌రెడ్డి పాలమూర్ న్యాయయాత్ర

**పదేళ్ల నుండి పాలిస్తున్న పాలకులకు స్వస్తి పలకాలి**

**కొత్తూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ప్రధాన సమస్యల పరిష్కారంపై పాలమూరు న్యాయయాత్ర ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, చల్ల వంశీచందర్‌రెడ్డి అన్నారు. సిడబ్ల్యూసీ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచం దర్‌రెడ్డి తలపెట్టిన పాలమూరు న్యాయయాత్ర స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజావేక్షణలో కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు జి.హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ యాత్ర సిద్దా పురం నుండి ఎస్‌బిపల్లి, కోడిచర్ల, పెంజర్ల మీదుగా కొత్తూర్‌కు చేరుకుంది. పెం జర్లలో ఏర్పాటు చేసిన న్యాయ యాత్ర సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులు రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.... గత ప్రభుత్వం పది ఏళ్ల రాష్ట్రాన్ని భ్రష్ట పట్టించిందని రాష్ట్రాన్ని 8లక్షల కోట్లు అప్పులకుప్పగా మార్చిందని మండిపడ్డారు. ప్రజాపాలకులుగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలలో రెండు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. మిగిత పథకాలు అతి త్వరలో ప్రజల ముందు ప్రవేశపెట్టబోతుందన్నారు. 12 గ్రామాల్లో బస్సు అవసరం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీర్లపల్లి శంకర్ తన దృష్టికి తెచ్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మేడారం జాతర అయిపోయిన తర్వాత బస్సు సౌకర్యం కల్పిస్తామని భరోసా కల్పించారు. కొత్తూర్ పురపాలికలో సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో కొత్తూర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ.... ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను గత పదేండ్లు అధికారంలో ఉన్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని ఈ ప్రాం తంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించుకోవడానికి పాల మూరు న్యాయాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలమూరు జిల్లాను నిర్లక్ష్యం చేశాయి. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చింది. ఇప్పుడైన ఈ ప్రాంతానికి సాగునీరు, తాగునీటి వసతులు, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలోని మండలాల్లో పర్యటించి సమస్యలను గుర్తించేందుకు యాత్ర చేపట్టడం జరిగిందన్నారు.



పాలమూర్ న్యాయయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్, చల్ల వంశీచందర్‌రెడ్డి



పెంజర్ల న్యాయయాత్ర సమావేశంలో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి

# కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో తెలంగాణకు నీటి కష్టాలు తప్పవు

**ఎమ్మెల్యే వివేకానంద**

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో తెలంగాణ ప్రజలకు నీటి కష్టాలు తప్పవని, తెలంగాణ ప్రయో జనాలను కేఆర్ఎంబీ తాకట్టు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ అధినేత ఈనెల 13న తలపెట్టిన ఛలో నల్లగొండ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలపై సర్వజనులు ఏకమై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ళ కాలంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అకుంఠిత దీక్షతో సస్యశ్యామలంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్‌యాదవ్, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కెపి వెంకటేష్, నవాబ్, వెంకటేష్, లక్ష్మయ్య, నర్సింగ్, తారాసింగ్, నవీన్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.


ఛలో నల్లగొండ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

**టోనీ అండ్ గయ్ హెయిర్ డ్రెస్సింగ్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

132 జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్ నందు శ్రావన్, కార్తిక్‌ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన టోనీ అండ్ గాయ్ హెయిర్ డ్రెస్సింగ్‌ను ఎమ్మెల్యే కెపి వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు తమ నైపుణ్యాలతో స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తూ అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ కార్పోరేటర్ రావుల శేషగిరి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్‌గౌడ్, జ్ఞానేశ్వర్, ఎల్లాగౌడ్, విజయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంట్ వివరాలు సేకరణ



కంటోన్మెంట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో పేద ప్రజలకు ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం అధికారులు వివరాలను నమోదు చేసుకుంటున్నారు. ఆదివారం రైల్‌నిలయం అంబేద్కర్‌నగర్‌లో ట్రాన్స్‌కో అధికారులు ఇంటింటికి తిరిగి తెల్ల రేషన్‌కార్డులు, ఆధార్‌కార్డుల వివరాలను సేకరించారు.

## హనీట్రాప్‌తో ఉన్నదంతా ఊడ్చేస్తారు!

హిమాంబి కూతురు నసీమాను చూశాడు రాము. కూతురుతో పడక సుఖం కావాలని అడిగాడు రాము. తన కూతురు అలాంటిది కాదని, అడ్డు చెప్పింది హిమాంబి. పలుమార్లు రాము ఏకంగా నసీమాను వేధించాడు. దీంతో తెలివిగా ఆలోచించింది హిమాంబి. ఇక రాముతో పనేముంది.. పీడ వదిలించుకోవాలనుకుంది. కూతురుతో కలిసి పక్కా ప్లాన్‌తో రామును అత్యంత కిరాతంగా హత్య చేయించింది. అయితే.. రాము హత్యలో రౌడీ షీటర్లు, రాము స్నేహితుడు మణికంఠ ఎందుకు ఇన్వాల్వ్ అయ్యారు. ఇక్కడే పెద్ద ట్విస్ట్.. సినిమాటిక్ రేంజ్‌లో మణికంఠ, హిమాంబి, నసీమా, రౌడీషీటర్ల మధ్య పరిచయం వెలుగులోకి వచ్చింది. సింగోటం రాము.. జువ్వ ఆడే క్రమంలో మణికంఠ, వినోద్ పరిచయం అయ్యారు. గ్యాంగులుగా ఏర్పడి పలు ప్రాంతాలకు వెళ్తూ జువ్వ ఆడేవాళ్ళు ఈ ఆటలో రాము వంద కోట్ల రూపాయల వరకు సంపాదించగా.. మణికంఠ, వినోద్ మాత్రం 20 కోట్ల వరకు సంపాదించారు. దీంతో.. ఈర్ష్య మొదలైంది. మనస్పర్థలు వచ్చాయి. రాము, మణికంఠ మధ్య గొడవ జరిగింది. మణికంఠను తీవ్రంగా కొట్టి, కారుతో ఢీకొట్టి, కారును పైకి ఎక్కించి హత్య చేయబోయాడు రాము. లక్కీగా మణికంఠ ప్రాణాలతో బయటపడినప్పటికీ, మొహానికి తీవ్ర గాయాలై, ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నాడు. రాము దాడిలో తీవ్రంగా గాయపడ్డ మణికంఠ.. కక్ష పెంచుకున్నాడు. రివేంజ్ తీర్చుకోవాలని రామును ఎలాగైనా అంతం చేయాలని అనుకున్నాడు. పలుమార్లు రెక్కీకూడా నిర్వహించాడు. రాము దాడిలో తీవ్రంగా గాయపడ్డ మణికంఠ.. కక్ష పెంచుకున్నాడు. రివేంజ్ తీర్చుకోవాలని రామును ఎలాగైనా అంతం చేయాలని అనుకున్నాడు. పలుమార్లు రెక్కీ నిర్వహించి.. అటాక్‌కు ప్లాన్ చేసి విఫలమయ్యాడు. సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు మణికంఠ. ఇద్దరిఇ మధ్య స్నేహం ఉన్నప్పుడు రాము, మణికంఠ, వినోద్‌లకు హిమాంబిని పరిచయం చేశాడు. హిమాంబి దగ్గరకు రాము వెళ్లే క్రమంలో వినోద్, మణికంఠను కూడా తీసుకెళ్లేవాడు. వినోద్‌కు హిమాంబి కూతురు నసీమాతో ఏర్పడ్డ పరిచయం ప్రేమగా మారింది. నసీమాను డీప్‌గా లవ్ చేశాడు వినోద్. ఇంతలో సింగోటం రాము తనను వేధిస్తున్న విషయం ప్రియుడు వినోద్‌తో చెప్పింది నసీమా. ఆగ్రహానికి లోనైన వినోద్ స్నేహితుడు మణికంఠకు విషయం చెప్పాడు. ఇదే అవకాశంగా మలుచుకున్నాడు మణికంఠ. ఎప్పటి నుంచో రాముఉ హత్యకు ప్లాన్ చేస్తున్న మణికంఠ..నసీమా, హిమాంబి సాయం కోరాడు. రామును వదిలించుకోవాలని చూస్తున్న హిమాంబికి మణి, వినోద్‌లు కూడా తోడయ్యారు. హిమాంబి కూడా అదే అదనుగా తోడయ్యారు. హిమాంబి కూడా ఇదే అదనుగా భావించింది. రాముకు కాల్ చేసి పిలిచింది. ఎప్పటి నుంచో తన కూతురిపై ఆశపడుతున్నావ్ కదా.. కూతురును రెడీ చేసి సిద్ధంగా ఉంచుతాను అని నమ్మబలికింది. దీంతో.. రాము ఆనందానికి అవదుల్లేవు. ఎంతో కాలంగా వేచిచూసిన అద్భుత క్షణం అనుకున్నాడు. ఉన్నఫలంగా వెళ్లాడు. ఎక్కడికి వెళ్లినా ఐదారుగురు గ్యాంగ్ వెళ్లే రాము, ఈసారి ఒంటరిగా వెళ్లాడు. వెళ్తూ వెళ్తూ మద్యం బాటిల్ కూడా తీసుకెళ్లాడు. యూసుఫ్‌గూడ ఎల్ఎన్ నగర్‌లోని హిమాంబి ఇంటికి చేరుకున్నాడు రాము. ఈ విషయాన్ని వినోద్, మణికంఠలకు చెప్పింది హిమాంబి. అప్పటికే ప్లాన్ ప్రకారం.. రౌడీషీటర్ జిలానీతో పాటు బయట 11 మందితో ఎదురుచూస్తున్న గ్యాంగ్ హిమాంబి ఇంట్లోకి ప్రవేశించారు. నసీమా, హిమాంబి ముందే విచక్షణా రహితంగా కత్తులతో దాడి చేశారు. రాము మర్మాంగాలను కోశాడు వినోద్. రాము ఒంటిపై 25కిపైగా కత్తిపోట్లు అవడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు రాము. హత్యకు సహకరించిన రౌడీషీటర్ జిలానీ తన అనుచరులతో అక్కడి నుంచి పారిపోయాడు. మణికంఠ, రాము బామ్మర్దికి వీడియో కాల్ చేశాడు. మీ బావను చంపేశానని.. వచ్చి బాడీ తీసుకెళ్లామని చెప్పాడు. మణికంఠ, వినోద్, మరికొందరు కలిసి రాంరెడ్డినగర్‌లోని బార్ వద్ద టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. పాతకక్షల కారణంగా ఒకరు.. తన ప్రియురాలిని లోబర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని మరొకరు.. వాడుకున్నాం ఇక వదిలేద్దాం అనే స్వలాభాపేక్ష మరొకరిది. మొత్తానికి సింగోటం రాము అత్యంత కిరాతకంగా హతమయ్యాడు. వక్రమార్గంలో సంపాదించినా.. అబ్దుల్ కలాం ఫౌండేషన్ పేరుతో సోషల్ సర్వీస్ చేస్తున్న రాము హతమయ్యాడు. ఇప్పుడిప్పుడే పొలిటికల్ ఎంట్రీ ఇద్దామనుకున్న రాము ఆశలు ఆవిరయ్యాయి. తాను పట్టిన కత్తికి తానే బలైనట్టు.. తన మనుషుల చేతుల్లోనే రాము బలయ్యాడు. రాము హత్యతో ప్రమేయం ఉన్న మణికంఠ, వినోద్, మహ్మద్ ఖైసర్, కావలి శివకుమార్ అలియాస్ బండ శివ, కప్పల నిఖిల్‌తో పాటు హత్యకు ప్రోత్సహించిన నసీమా, ఆమె తల్లి హిమాంబి అలియాస్ హాసీనాలను అరెస్ట్ చేసి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## అనారోగ్యంతో కార్మికురాలు ఆత్మహత్య

చార్మినార్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న ఓ మహిళా కార్మికురాలు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం బహదూర్ పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా కథనం ప్రకారం.. కిషన్‌బాగ్ సమీపంలోని ఎస్‌పి నగర్‌కు చెందిన బిచ్చన్న భార్య శంకరమ్మ (55) కార్మికురాలుగా పని చేస్తున్నది. కాగా శంకరమ్మకు ఆరోగ్యం సరిగ్గా లేనందున మూడు ఆపరేషన్లు జరిగాయి. తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతున్న శంకరమ్మ జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం ఉదయం భర్త బిచ్చన్న ఇంట్లోకి వెళ్లి చూడగా భార్య శంకరమ్మ మృతి చెంది ఉంది. భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం శంకరమ్మ మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యతో గొడవ పడి భర్త బలవన్మరణం

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : భార్యతో గొడవ పడి ఒభర్త ఇంట్లో ఆత్మహత్మకు పాల్పడిన సంఘటన ఆదివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్గా ప్రాంతానికి చెందిన నర్సింహ్మాచారి (60) వృత్తి రీత్యా కార్పెంటర్. శనివారం రాత్రి నర్సింహ్మాచారి భార్యతో గొడవకు దిగాడు. ఆదివారం ఉదయం పని కోసం వెళ్లిన నర్సింహ్మాచారి కొంత సేపటి తర్వాత ఇంటికి వచ్చి ఆత్మహత్మకు పాల్పడ్డాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యలకు అప్పగించారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రసీదులను జాగ్రత్తగా ఉంచుకోవాలి


రసీదులను పంపిణి చేస్తున్న దిడ్డి రాంబాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: గృహజ్యోతి పథకం కోసం ప్రజలు ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన సమాచార ధృవీకరణ కార్యక్రమం సిబ్బంది ద్వారా జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దిడ్డి రాంబాబు చెప్పారు. ఆదివారం కాచిగూడ లింగంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తుకు సంబంధించిన రసీదు, ఆహార భద్రతా కార్డు నంబరు, ఆధార్ కార్డు నెంబరు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.

## అయోధ్య రామాలయ కరసేవకులకు ఘన సత్కారం


కరసేవకులతో ఆలయ చైర్మన్ పొటేల్ కృష్ణయాదవ్

ముషీరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: అయోధ్య రామాయం కోసం కరసేవలో పాల్గొన్న కరసేవకులను ఆదివారం కవాడిగూడలోని పరమేశ్వరాలయంలో ఘనంగా సత్కరించారు. ఆలయ చైర్మన్ పోటేల్ కృష్ణయాదవ్, విశ్వహిందూ పరిషత్ కవాడిగూడ ప్రఖండ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ అయోధ్య రామజన్మభూమి విజయోత్సవ సభలో కరసేవకులు ఆనాటి పరిస్థితులను, ప్రస్తుత అయోధ్య పరిస్థితులను వివరించారు. ఈ కార్యక్రమంకు విశ్వహిందూ పరిషత్ అఖిలభారత సమా కార్యదర్శి సత్యం, సభాధ్యక్షులు పొటేల్ కృష్ణయాదవ్, గౌరవ అతిథులు ధర్మజాగరణ సమన్వయ సమితి ప్రాంత సహ సంయోజకులు శ్రీనివాసన, ప్రముఖ న్యాయవాది గోసేవా సమితి విభాగ్ ప్రముఖ్ వనజ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త పొటేల్ రాహుల్ (సాయి), విశ్వహిందూ పరిషత్ కవాడిగూడ, సికింద్రాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు ముత్యాలరావు, కవాడిగూడ ఆర్యసమాజ్ నిర్వాహకులు గడీల ఆంజనేయులు పాల్గొని కరసేవలకు శాలువాలతో సత్కరించారు.


కొంపల్లి సెక్షన్‌లోని ప్రజా అపార్ట్‌మెంట్‌లో గృహజ్యోతి ధ్రువీకరణ కార్యక్రమాన్ని సందర్శించిన మేడ్చల్ అధికారులు

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు


వైద్య శిబిరాన్ని ప్రారంభించిన విశాల్‌గౌడ్

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శివాత్మిక క్లీనిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్‌గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, చుట్టుపక్కల కాలనీ, బస్తీ వాసులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శివాత్మిక క్లీనిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారిని ఈ సందర్భంగా విశాల్‌గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాత్మిక క్లీనిక్ మేనేజింగ్ డైరెక్టర్, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ సోమచంద్రశేఖర్, డాక్టర్ మాధురి సోమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సోమ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్స్‌ను ప్రారంభించిన నిజాంపేట్ మేయర్

నిజాంపేట్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : ప్రగతినగర్ జెఎన్‌టియూ రోడ్ నెక్సా షోరూం ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రసాద్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవ వేడుకల్లో మేయర్ కోలన్ నీలాగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసాద్ హాస్పిటల్స్ యాజమాన్య వైద బృందానికి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్లఓ పేరుగాంచిన ప్రసాద్ హాస్పిటల్స్ ప్రగతినగర్ రోడ్‌లో నిర్మించడం చాలా సంతోషమని, ఎప్పటికప్పుడు ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు రవికాంత్, బీసీ సెల్‌వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్‌రెడ్డి, రాము, అజయ్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామకృష్ణ

కంటోన్మెంట్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్తః ప్రజల సమస్యల పరిష్కారమే బీజేపీ లక్ష్యమని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె. రామకృష్ణ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ 5వ వార్డులో రెండు కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 5వ వార్డు కాలనీవాసుల అభ్యర్థన మేరకు భుగర్భ డ్రైనేజీ, స్ట్రాంవాటర్ డ్రైన్, సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు సబ్కా సాత్ సబ్కా వికాస్ లక్ష్యంగా పని చస్తున్నామని పేర్కొన్నారు. కంటోన్మెంట్ పరిధిలో నెలకొన్న ప్రతీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని, అభివృద్ధే మా సిద్ధాంతం అని చెప్పారు. ఈ కార్యాక్రమంలో కాలనీ అధ్యక్షుడు భాస్కర్ రావు, రవి, శంకర్, రాములు, నాగరాజు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి.వేణుగోపాల్**



హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మహిళా సాధికారత సాధించడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పాత్రను పోషించి ఉత్తమ వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇవి.వేణుగోపాల్ అన్నారు. ఆదివారం నగరంలోని టూరిజం ప్లాజాలో భారత ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ, ఉపాధి కల్పన, శిక్షణ, డైరెక్టర్ ఆఫ్ ఇండ్రస్టీస్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టవిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఒక రోజు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్ ఇవి.వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తద్వారా మహిళా సాధికారత సాధించి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలన్నారు. అటువంటి నైపుణ్యం, ఓపిక నేర్చుకునే తత్వం పట్టుదల పురుషుల్లో అంతగా ఉండదని, అందుకని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ నగేష్, డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ (ఎంఎస్ఎంఈ) మధుకర్‌బాబు, ప్రొడక్టవిటీ కౌన్సిల్ అధికారి డాక్టర్ టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. నగేశ్ మాట్లాడుతూ శ్రామికశక్తి నైపుణ్యం అంతరాలను తగ్గించుకోవడం, సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఒక సమగ్ర చొరవుగా కనిపిస్తోందన్నారు.


జూబ్లీహిల్స్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## సొంత అనుభవాన్ని మించిన జ్ఞానం మరొకటి లేదు

**జస్టిస్ బి.చంద్రకుమార్**


'బొగ్గురవ్వలు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్. చిత్రంలో జస్టిస్ బి.చంద్రకుమార్ తదితరులు

సైఫాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ నాయకుడు గురిజాల రవీందర్ రచించిన 'బొగ్గురవ్వలు' అనే పుస్తకాన్ని ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ జి.హరగోపాల్ ఆవిష్కరించారు. తెలంగాణ విద్యా వంతుల వేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ సొంత అనుభవాన్ని మించిన జ్ఞానం మరొకటి లేదని, సమాజంలో జరుగుతున్న దోపిడి, అన్యాయాలను తొలగించి మంచి సమాజ నిర్మాణానికి అందరూ ప్రయత్నించాలని సూచించారు. ఈ పుస్తకాన్ని తాను చదివినప్పుడు కొంత ఉద్వేకానికి గురికావాల్సి వచ్చిందని, అద్భుతంగా ఉందని, రవీందర్ తన అశయాలను తెలియజేశారని, ఆయన గొప్ప వ్యక్తి భవిష్యత్తు తరాలకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందన్నారు. ప్రొఫెసర్ జి.హరగోపాల్ మాట్లాడుతూ రవీందర్ తన అనుభవాలను చరిత్రగా రాశారని, బొగ్గురవ్వలు పుస్తకంలో అగ్ని పర్వతం లాంటి జీవితం కనిపిస్తుందన్నారు. ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి కార్మిక ఉద్యమం దేశవ్యాప్తంగా సజీవంగా ఉందన్నారు. బొగ్గురవ్వలు పుస్తకంలో రవీందర్ రాయవలిసిన సంఘటనలు విపులంగా రాయలేకపోయారని విచారం వ్యక్తం చేశారు. సికాస, రాడికల్ తదితర ఉద్యమాల గురించి విన్నవి రాయడం జరిగిందన్నారు. అర్థశతాబ్దంగా జరిగిన ప్రజా ఉద్యమాల చరిత్రను ఒక డాక్యుమెంటరీగా చేయాల్సిన అవసరం ఉందని, ఇది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని శ్రీనివాస్ చెప్పారు. ఈ సభకు డాక్టర్ చమన్‌సింగ్ అధ్యక్షత వహించగా, హెచ్ రవీందర్ పుస్తకాన్ని సమీక్ష చేశారు. రామకృష్ణారావు, సి.హెచ్.రమణాచారి, టివివి అధ్యక్షుడు అంబటి నాగయ్య, టియుఎఫ్ ఛైర్మన్ డా. చీమా శ్రీనివాస్, రచయిత గురిజాల రవీందర్ పాల్గొన్నారు.

## అద్భుతం సర్వవిద్యలతల్లి సరస్వతీదేవికి నృత్యనీరాజనం


ఇండియన్ పవర్ ఐకాన్‌తో గురువులను సన్మానిస్తున్న జస్టిస్ మధుసూదన్, రంజిత్, దైవజ్ఞశర్మ, రాజశేఖర్‌రెడ్డి తదితర అతిథులు

నాంపల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : చదువు, సంగీత, సాహిత్య, నృత్య సకల విద్య జ్ఞానప్రాప్తికి తల్లి అయిన సరస్వతీదేవి పుట్టినరోజు వసంత పంచమిని పురస్కరించుకొని విద్యార్థులు వివిధ కళాప్రదర్శనలతో నృత్యనీరాజనం సమర్పించడం, ఈ మహోన్నత కార్యక్రమాన్ని ఆర్‌కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా రంజిత్ అధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం విశిష్టతను సంతరించుకొందని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బూర్గుల మధుసూదన్ అన్నారు. చిల్లా రాజశేఖర్‌రెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ సార స్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ మధుసూదన్ గౌరవ అతిథులు దైవజ్ఞశర్మ, మిస్సెస్ తెలంగాణ సుధానా యుడు, ఆంజనేయులు, జ్యోతి, కె.భాస్కర్‌గుప్తా తదితరులతో కలిసి గురువు రాఘవ, చంటి, కళ్యాణిభవ్యశ్రీ, దుర్గ, శివకుమార్, దీక్షిత, ప్రతీక, వసంత, రాఘవేంద్ర, వరుణ్, విజయ్‌బాబు, సురేష్ కుమార్, సాయినికిత తదితరులను ఇండియన్ పవర్ ఐకాన్ అవార్డులతోను, నృత్యనీరాజనం సమర్పించిన కళాకారులను శ్రీపంచమి అవార్డులతోను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## కేంద్రంలోని బిజెపితోనే అభివృద్ధి సాధ్యం


కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆదివారం భక్తులు అయోధ్యలోని శ్రీ రామ మందిరాన్ని సందర్శించటానికి ప్రత్యేక ట్రైన్‌లో తరలి వెళ్లారు. మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డిలు కలిసి ప్రత్యేక ట్రైన్‌కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఐదు వందల సంవత్సరాల పోరాటం అనంతరం అయోధ్యలో భవ్య శ్రీ రామ మందిరం నిర్మాణం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మ్యానిఫెస్టో


మ్యానిఫెస్టోను ఆవిష్కరిస్తున్న స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: సికింద్రాబాద్ పార్లమెంట్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నేత, సిఎ వేణుగోపాలస్వామి ఆధ్వర్యంలో రూపొందించిన సికింద్రాబాద్ పార్లమెంట్ మెనిఫెస్టోను కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ స్టూడెంట్స్, వర్కింగ్ ప్రొఫెషనల్ ప్రతినిధులు ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ సారి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుదని చెప్పారు. ఇందులో భాగంగా వేణుగోపాలస్వామి సారథ్యంలో నియోజకవర్గాల అభివృద్ధికి ప్రభుత్వ నిధులతోపాటు, స్వచ్ఛంద సంస్థల నిధులను కూడా వినియోగించేలా ప్రత్యేక మ్యానిఫెస్టో రూపొందించినట్లు చెప్పారు. రాహుల్‌గాంధీ తలపెట్టిన భారత్ జోడో న్యాయ యాత్రను స్ఫూర్తిగా తీసుకుని వేణుగోపాలస్వామి సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి డివిజన్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి ఆయన ద్వారా రెండు కోట్లు సిఎస్ఆర్ నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్, రంగారెడ్డి, సుశృత్, షరీఫ్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా పెంచాలి: సరోజా వివేక్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: చిన్నతనం నుంచే పిల్లలను ఆడ, మగ తేడా లేకుండా మంచి, చేడులను తెలియజేస్తూ పెంచాలని గడ్డం సరోజావివేక్ సూచించారు. నారాయణగూడలోని కేశవ మెమోరియల్ కళాశాలలో జరిగిన మహిళా శక్తి సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. పూర్వం ఇళ్ళలో తాతయ్యలు, నాయనమ్మలు కూడా చాలా కండిషన్లు పెట్టేవారని, ప్రస్తుతం తల్లిదండ్రులు అమ్మాయిలను అన్ని విధాల ప్రోత్సహిస్తున్నారని ఆమె వివరించారు. ఇంట్లో మహిళా ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు సజావుగా నడుస్తుందనేది వాస్తవమని, వర్కింగ్ ఉమెన్స్ ఇంటిపని, ఆఫీస్ పని రెండింటిని చక్కగా సక్సెఫుల్‌గా చేస్తున్నారంటే అది వారి సామర్థ్యానికి ఉదాహరణ అన్నారు. ఈ మహిళా సమ్మేళనంలో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**పేద విద్యార్థులు క్రీడల్లో, అంతర్జాతీయ వేదికల్లో సత్తా చాటేలా చేస్తాం**

మహిళలు ఒకరికి మరొకరు సహకారం అందించుకుంటూ ముందుకు సాగాలని నైనా జైస్వాల్ సూచించారు. కాలాన్ని బట్టి మహిళలు ఎన్నో పాత్రలను పోషిస్తుంటారని, అందుకే భారతీయ సంస్కృతిలో స్త్రీలకు ఎంతో గౌరవం ఉంటుందన్నారు.

## అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు


వెంగళరావునగర్ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ప్రజలంతా అన్ని వేళల సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆదివారం వెంగళరావునగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మూడవ సారి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి తనను హ్యాట్రిక్‌గా గెలిపించినందుకు నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆలయంలో ఆలయ చైర్మన్ ఈ.నర్సింగ్‌రావు ఏర్పాటు చేసిన పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ తరపున నర్సింగ్‌రావు శాసనసభ్యులు మాగంటి గోపినాథ్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దేదిప్య విజయ్‌కుమార్, విజయ్ ముదిరాజ్, వేణు, రామకృష్ణ, పవన్ ముదిరాజ్ పాల్గొన్నారు.



ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

## 16న జరిగే గ్రామీణ బంద్ విజయవంతం చేయాలి

**యాచారం ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అవలం భిస్తున్న ప్రజావ్యతిరేఖ విదానాలకు నిరసనగా ఈనెల 16న చేపటడు తున్న దేశవ్యాప్త గ్రామీణ బందును విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు.ఆదివారం యాచారం మండల పరిధిలోని గన్‌గల్,దర్మన్నగూడ గ్రామాలలో ఎఐఎడబ్ల్యుయు, ఎఐకెఎస్,సిఐటియు నాయకులు బంద్‌కు సంబంధించిన కరపత్రాల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి,వ్యకాస జిల్లా అధ్యక్షుడు అంజయ్య మాట్లా డుతూ...కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి 10 ఏళ్లలో పేదలకు ఎలాం టి అభివృద్ధి జరగలేదని మోడీ ప్రభుత్వం ధరలు పెరిగి పేదలకు భారంగా మారిందని అందుకే మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలకు నిరసన 16 గ్రామీణ బందు చేపట్టడు తున్నట్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్,రైతు సంఘం జిల్లా నాయకులు సర్పంచ్ భషయ్య,సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జంగయ్య, వ్యకాస జిల్లా నాయకులు జంగయన్య,రైతు సంఘం జిల్లా నాయ కులు ఆంజనేయులు,రాములు,శ్రీశైలం,హన్మంతు పాల్గొన్నారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఉన్నతంగా ఎదగాలి

**సహాయత ట్రస్ట్ చైర్మన్ మంజూర్ గౌరీ**

**మొయినాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని క్షమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలని సహాయత ట్రస్ట్ చైర్మ న్ ముఖ్యఅతిథి మంజూర్ గౌరీ అన్నారు. మొయి నాబాద్ మండల కేంద్రంలోని చాలెంజర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్స వ వేడుకలను అంబరానంటే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి నిర్వహించారు. ఈ వేడుకలకు ము ఖ్య అతిథిలుగా సహాయతా ట్రస్ట్ చైర్మన్ మజూరు గౌరీ కేంద్ర రీసెర్చ్ అభివృద్ధి శాఖ డైరెక్టర్ అమిరుల్లా ఖాన్ పాల్గొని వారు విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి వేగవంతమైన సాంకేతిక పరమైన రోజుల్లో సామాజిక విలు వలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యాద్వారా కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని వెల్లడించారు. అనంతరం ముఖ్య అతిధులను పాఠశాల యాజమాన్యం సత్కరించా రు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు సాంస్కృతిక కార్యక్ర మాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో సహాయత ట్రస్ట్ సీ ఈవో సయ్యద్ అని సుద్దీన్ ట్రెజరర్ దీనిగౌరి ట్రస్టీవలి మొహ్మద్ ప్రిన్సి పాల్ గురుప్తా పర్వీన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఐదో తరగతి గురుకుల ప్రవేశపరీక్ష విటిజి సిఈటి ప్రశాతం డాక్టర్ శారదా వెంకటేష్

**మొయినాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ గురుకు లా ల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం ఆదివారం నిర్వహించిన గురుకుల ప్రవేశపరీక్ష ప్రశాంతంగా ముగిసింది.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 22 పరీక్షాకేంద్రాలలో నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలు 7,193 మంది దరఖాస్తు చేసుకోగా 6746 మంది విద్యార్థులు హాజరయ్యారు. వికారాబాద్‌లోని శివారెడ్డిపేట కొత్తగడి తెలంగాణ రెసిడెన్షియల్ వికారాబాద్ పాఠశాలలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అం దరూ ప్రధానాచార్యులు అధ్యాపకుల సహకారంతో పరీక్షసజావుగా నిర్వహించామని రంగారెడ్డి మరియు హైదరాబాద్ ప్రాంతీయ సమన్వ యాధికారి శారదా వెంకటేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## న్యాయ యాత్రను విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 11,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మడలంలో సోమవారం నిర్వహిస్తున్న పాలమురు న్యాయ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేం ద్రంపల్లి రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 11,(ప్రభాతవార్త):** వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన కరాటే పోటీల్లో జిల్లెడు చౌదరిగూడ మండల కరాటే విద్యార్థులు తమ ప్రతిభను కనబంరిచినట్లు మాస్టర్ నందు తెలిపారు. ఐదవ ఇంటర్‌నేషనల్ ఓపున్ కరాటే కుంగ్ ఫూ టోర్న మెంట్‌లో బ్రుస్లికింగ్స్ మార్షల్ ఆర్ట్ ఆకాదమి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో ధనుష్ మొదటి స్థానం, జశ్వంత్ రెండవ స్థానంలో నిలిచినట్లు ఆయన పెర్కొన్నారు. అలాగె సిద్దు రెండవ స్థాయి మెడల్ సాదించినట్లు ఆయన వివరించారు. విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, మాస్టర్ ఖాజపాష, మాస్టర్ రమేష్, హాజీలు అభినందించారు.

## కొత్త చెరువు కాపాడాలని దీక్ష



కొత్తచెరువును కాపాడాలని దీక్ష చేస్తున్న దృశ్యం

**ఆదిభట్ల ఫిబ్రవరి11,ప్రభాతవార్త :** ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ గ్రామ రెవెన్యూ పరిధిలోని కొత్త చెరువు సర్వే నెంబరు 338/ఎ,338/బి గల 20.19 ఎకరాల భూమి సర్వే చేయించి హద్దులు నిర్ణయించగలరని కొద్ది రోజులుగా శాంతియుతంగా న్యాయ దీక్ష చేస్తున్నారు.నీటిపారుదల శాఖతో ఎఫ్‌టిఎల్ ఎంత సికం భూమి ఎంతా అనేది సర్వే చేయించాలన్నారు.ఏ దిక్కున ఎన్ని గొలుసులు ఉన్నాయో ప్లాన్ మప్‌తో సహా బోర్డు మంరియు హద్దు రాయిలను ఏర్పాటు చేయాలని కోరారు.కావున దీనిపై తగిన విధంగా స్పందిం చగలరని కోరుతున్నారు.ఈ దీక్ష కార్యక్రమానికి ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ మహేందర్ గోపగాల మద్దతు తెలిపారు.

## మిత్రుడి కుటుంబాన్ని స్నేహితుల అండ

**మేడ్చల్, ఫిబ్రవరి 11. ప్రభాతరవార్త :** మేడ్చల్‌లో మిత్రుడి కుటుంబానికి చిన్న నాటి స్నేహితులు అండగా నిలిచి ఆర్థికంగా ఆదుకున్నారు. మేడ్చల్ పట్టణానికి చెందిన కుమార్ పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. తనతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు మృతి చెందగా అతని కుటుంబానికి అండగా నిలువాలని కుమార్‌తో కలిసి మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చదువు 1991 పదో తరగతి బ్యాచ్ మిత్రులు స్పందించారు. కొంతమంది కలిసి డబ్బులు పోగు చేసుకుని తనవంతు సహాయంగా కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. అతని పిల్లల చదువులకు కూడ చేతనైన సహాయం చేయడానికి ప్రయత్నం చేస్తామని బరోస కల్పించి పిల్లలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.





వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శేషం శ్రీనిధి

## ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

**ఆమనగల్లు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో మహతి క్లీనిక్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైం దని నిర్వహకులు సోమరాజు యాదగిరి తెలిపారు. శిబిరంలో 60మంది పాల్గొని వైద్య పరీక్షలను పొందారు. డాక్టర్ శేషం శ్రీనిధి ఆధ్వర్యంలో వైద్య బృందం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అంతకు ముందు శిబిరాన్ని సోమరాజు యాదగిరితో కలిసి డాక్టర్ శేషం శ్రీనిధి ప్రారంభించారు. పట్టణంతోపాటు పలు గ్రామాల ప్రజలు హాజరై ఉచితంగా వైద్య పరీక్షలను పొందారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతిని ధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో హోమపూజలు చేస్తున్న భక్తులు, చిత్రంలో అధ్యక్షులు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త

**ఆమనగల్లు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో ఆదివారం వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తులు భక్తిశ్రద్ధల మధ్య కన్నులపండువగా జరుపుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా నిర్వహకులు వివిధ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త పర్యవేక్షణలో వేడుకలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమైన వేడుకలు మధ్యాహ్నం హోమ అగ్నిగుండ ప్రవేశం, ప్రసాద వితరణతో ముగిశాయి. ఆలయ ప్రధాన పూజారులు దినేష్, శీనయ్యల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారికి అభిషేకం, గోత్రనామాల పూ జలు, సామూహిక కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బికుమాం డ్ల నర్సింహ్మా, డాక్టర్ బికుమాండ్ల శ్రీనివాస్, మండెం చంద్రశేఖర్‌గుప్త, నీలం యాదయ్య, కుమారస్వామి, దొంతుసత్యనారాయణ, జూలూరి నర్సింహ్మా, కల్వ విజయ్, జగన్, వాస శ్రీనివాస్, జూలూరి రవీంద్ర, ఆకుతోట శ్రీనివాస్, కట్ట దేవేందర్ తదితరులు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

**మాడ్గుల,ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** మాడ్గుల సీఐగా ఆదివారం విష్ణువర్ధన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.మాడ్గులలో పని చేసిన సీఐ రాజశేకర్ గౌడ్ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లా డుతూ..శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు,నాయకులు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.మండలంలో జరిగే అక్రమలలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదన్నారు.బాధ్యతలు స్వీకరించిన సీఐ విష్ణువర్ధన్‌రెడ్డికి ఎస్ఐలు రాములు,ఉపేంద్,సిబ్బంది స్వాగతం పలికారు.

## మరకత లింగేశ్వరస్వామిని దర్శించుకున్న సినీ నటుడు హరీష్



చెందిప్ప గ్రామంలో ఉన్న శ్రీ మరకత లింగేశ్వరస్వామిని దర్శించుకున్న సినీ నటుడు హరీష్

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలంలోని చెందిప్ప గ్రామంలో ఉన్న శ్రీ మరకత లింగేశ్వరస్వామిని సినీ నటుడు హరీష్ ఆదివారం దర్శిం చుకున్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రేమ ఖైదీ వంటి పలు గొప్ప సినిమాల్లో హరీష్ నటించారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా నటుడు హరీష్ మాట్లాడుతూ మరకత లింగేశ్వరుని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రాజ్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి సమావేశానికి బిఆర్ఎస్ కార్యకర్తలు హాజరవ్వాలి

**తలకొండపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలు కల్వకుర్తిలో నిర్వహించే సమావేశానికి హాజరవాలని బిఆర్ఎస్ తలకొండపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు సికేర్ గార్డెన్లో నిర్వహిస్తున్నామని ఈ సమావేశానికి ఇటీవల పదవివిరమణ పొందిన సర్పంచులు, ఉపసర్పంచులకు సన్మాన కార్యక్రమం, ఈ నెల 13న నల్గొండ జిల్లాలో నిర్వహించే కృష్ణ ప్రాజెక్టు సమావేశానికి సంబంధిత అంశాలపై చర్చించేందుకు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాజీ విఫ్ గువ్వల బాలరాజ్ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, హాజరవుతున్నందున అందరూ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రతినిధులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## న్యాయయాత్రకు హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి

**తలకొండపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** గత కొన్ని రోజులగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని గ్రామాలలో న్యాయయాత్ర పేరుతో తిరుగుతున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచందర్‌రెడ్డి ఆదివారం షాద్‌నగర్ నియోజకవర్గంలో పర్యటిస్తుండడంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి యాత్రకు హాజరై మద్దతు తెలిపారు.షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలో కొత్తూరు మండలంలో వంశీచందర్‌రెడ్డి పర్యటిస్తుండడంతో రా ష్ట్ర రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి వంశీచంద్‌రెడ్డి నిర్వహిస్తున్న యాత్ర ఎంతో ఉపకరిస్తుందని యాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిజేశారు.



రవాణా శాఖమంత్రితో కలిసి న్యాయ యాత్రకు హాజరైన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



నాగారం జిల్లా పరిషత్ స్కూల్‌లో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న తల్లూరి ఫౌండేషన్ డాక్టర్లు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కీసర, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ స్కూల్‌లో తల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెట్ మెడికల్ సర్వీసెస్ ద్వారా ఉచిత మెడికల్ క్యాంపు,బ్లడ్ డొనేషన్ క్యాంపును చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్,తల్లూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మంజులారావు,డాక్టర్లు ధన,స్నేహ,మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం



అంబేద్కర్ జ్ఞానమాలలో పాల్గొన్న గోదుమకుంట గ్రామ వార్డు మాజీ వార్డు సభ్యురాలు మంచాల స్వరూప పెంటయ్య

**కీసర, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను నేరవేర్చడానికి కృషి చేయాలని గోదుమకుంట 9వ వార్డు మాజీ వార్డు సభ్యురా లు మంచాల స్వరూప పెంటయ్య అన్నారు.ఆదివారం మండల అంబేద్కర్ సం ఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్,ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో ప్రధాన చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి 107వ జ్ఞానమాల కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ తన భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్‌ని కొనియాడారు. మండల అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు బక్కని కుమార్,పారునంది వేణుగోపాల్, కోశాధికారి కానుకుంట శ్యాంకుమార్,సంయుక్త కార్యదర్శులు కట్ట శంకరయ్య,కంచేమీది సంతోష్,గంగి సుధాకర్,బత్తుల ఆంజనేయులు,మొరుగు నవీన్,పెద్దులు,గోదుమకుంట గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మంచాల శ్రీకాంత్,నాయకులు మొరుగు రవీందర్,మంచాల రాజలింగం,దాయర శ్రీని వాస్, శీలం మల్లేష్,బోడ శ్రీనివాస్,చినింగణి యాదగిరి,బంటు శ్రీనివాస్, చినిం గణి సుధాకర్,పండుగ రాజలింగం,దాయర ఎర్ర సాయిలు,దానగల్ల అరవింద్, తుడుం బాలక్రిష్ణ,ఆర్‌సిఎం ప్రకాష్,పూంద్రు పవన్‌లు పాల్గొన్నారు.

## గృహజ్యోతికి దరఖాస్తులు చేసుకోవాలి



గృహజ్యోతి దరఖాస్తులను స్వీకరిస్తున్న కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్

**కీసర, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** గృహజ్యోతికి ప్రతి ఒక్కరూ ధరఖాస్తులు చేసుకో వాలని దమ్మాయిగూడ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ అన్నారు. ఆదివారం వీకర్ సెక్షన్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో గృహజ్యోతి క్యాంపును ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ జ్యోతికి ప్రజాపాలన రసీదు,ఆహర భద్రత కార్డు,ఫోన్ నంబరు,రేషన్ కార్డు నంబరు,సర్వీసు నంబరుతో వచ్చి ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని వార్డు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్,లైన్‌మెన్ శ్రీను,వార్డు అధ్యక్షులు బాకర్, మైనారిటీ ప్రధాన కార్యదర్శి రియాజ్ బాయ్,నాయకులు పాస్టర్ నరసింహ్మా, పుష్పమ్మ,రవి నాయక్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీంభరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీంభరత్

**నవాబుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జి బీం భరత్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన ఆయా పార్టీలక చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో సీనియర్ నాయకులు దుబ్బ గోపాల్, వేమారెడ్డి, ఎం సాయికుమార్ బేగరి బాలరాజు ఎం బాలరాజు మద్దెల శ్రీను ఎ నర్సింలు పలుగుట్ట శ్రీశైలం బూరుగు పల్లి కొండరెడ్డి ఎండి నషీర్ వెంకటేష్ ఎం కామల్ నారేగూడం పాం దురంగారెడ్డి పి శ్రీనివాస్ అలంపల్లి కిష్టయ్య, బాలు ఎం చించల్ పేట గ్రామ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి, ఎం పాండురంగారెడ్డి తదిత రులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఎంపిటిసి ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుఢీకుని వ్యక్తి మృతి

**నవాబుపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్న సంఘటన లో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామానికి చెందిన బిల్లపాటి బీరయ్య (35) చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎఎస్ఐ భరత్ భూషన్ తెలిపారు. శనివారం మండల పరిధి లోని ఎక్మామిడి గ్రామ సమీపంలో బైక్ ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా డీకొన్నా యి. దీంతో బైక్‌పై వస్తున్న భీరయ్య కిందపడిపోయి తీవ్రగాయాలకు గురైయ్యా డు. 108 వాహనంలో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. పరిస్థితి విషయంగా ఉండడంతో మెరుగైన చికిత్సకోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ ఆయన రాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 11. ప్రభాతరవార్త :** భూ వివాదంలో మేడ్చల్ పోలీసులు వేదిస్తున్నారని బాదితులు ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మం డలం, విరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తీగల నరసింహ, తీగల లక్ష్మీ, తీగల కృష్ణలు తెలిపిన వివరాల ప్రకారం వీరారెడ్డి పల్లి శివారులో తమకు ఉన్న అసైన్డ్ భూమిపై రియల్టర్లు దాసరి శ్రీనివాస్, క్రాంతి కిరణ్‌లు కన్నేసి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదనతో వారు ఆరోపించారు. మా భూమిపైకి కబ్జాదారులను రాకుండా అడ్డుకోవడంతో వారికి మేడ్చల్ పోలీసులు మద్దతు పలికి తమను బెదిస్తున్నారని బాధితులు ఆరోపించారు. మా భూమి కబ్జా కాకుండా ఉన్నతాధికారులు, ప్రభుత్వం ఆదుకుని, కబ్జాదారులపై, పోలీసులపై చర్యలు తీసుకోవాలని బాదితులు కోరుతున్నారు.కేసు నమోదు చేశాం... మేడ్చల్ సీఐ నర్సింహారెడ్డి మేడ్చల్ మండల పరిధిలోని మైసిరెడ్డిపల్లి గ్రామ శివారులోకి వచ్చే భూమిపై మాత్రమే తమకు గతంలో వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీఐ నర్సింభహారెడ్డి తెలిపారు. తాము ఎవరిని బెదిరించలేదని ఈ సందర్భంగా సీఐ పేర్కొన్నారు.



ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని సన్మానిస్తున్న సమాజం ప్రతినిధులు

## వార్డు సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

**ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని కోరిన కౌన్సిలర్ శ్రీలత**

**తాండూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చొరవ చూపా లని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని వార్డు కౌన్సిలర్ సాహుశ్రీలత కోరారు. ఆదివారం శ్రీతుల్జా భవాని ఆలయంలో క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సాహు శ్రీలత వార్డులో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తుల్జా భవాని ఆలయం పరిసరాల్లో మురుగు నీటితో పాటు సుద్దతో నిండి ఉందని, ఆలయం ముందు 30ఫీట్లు రోడ్డును ఆక్రమించడంతో భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని అన్నారు. అదేవిదంగా బాలాజీ నగర్‌లో మురుగు నీటి కాలువలు లేనందున పక్కన ఉన్న శివాలయం మ్యూజియం మురుగు నీటితో నిండి పోతుందని తెలిపారు. వార్డులు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై వెంటనే ఎమ్మెల్యే స్పదింస్తూ రోడ్డు ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకుంటామని, వార్డులో సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల తరుపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, సమాజం ప్రతినిధులు, నాయకులు తద్దితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**పెద్దేముల్, పిబ్రవరి 11, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో ఆదివారం జరిగిన వివిధ శుభకార్యాలలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. మంబాపూర్ గ్రామానికి చెందిన వడ్డె రాములు కుమారుడి వివాహంతో పాటు సాకలి దత్తు వివాహనికి ఎమ్మెల్యే హజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. అంతకు ముందు కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతిఒక్కరు దైవచింతన కలిగియుండాలని, గ్రామదేవ తలను కొలవడం వల్ల గ్రామాలలో సుఖశాంతులు నెలకొంటాయని అన్నారు.ప్రతిఒక్కరు సమాజసేవకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి,మండల కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు ఎస్.నారాయ న్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, రాధక్రిష్ణరెడ్డి కొండాపూర్ మాజీసర్పంచ్ చంద్రప్ప, చందర్, యువనా యకులు రుద్రారం మహిపాల్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, పీటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ పై దాడి అమానుషం

**ఆమన్‌గల్లు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ అరుణ పై కొంతమంది అమానుషంగా దాడి చేయడం సరైంది కాదని రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్య క్షులు వీరబ్రహ్మ రామోహన్ అన్నారు.చైర్మెన్ అరుణ పై జరిగిన దాడిని ఆమన్‌గల్లు ఆర్యవైశ్య సంఘం తీవ్రంగా ఖండించిందని ఆయన తెలి పారు. పంట దిగుబడులు అధికమైనప్పుడు ధరలలో హెచ్చ తగ్గులు ఉండడం మామూలేనని,దానికి చైర్మెన్‌ను బాధ్యులుగా చేసి దాడి చేయడం సరి కాదన్నారు.దాడి చేసిన వారిని చట్ట ప్రకారం చర్య లు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.విలేకరుల సయా వేశం లో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చంద్రశేకర్‌గుప్త, బిక్కుమాండ్ల శ్రీని వాస్,శ్రీధర్,కందే పాండురంగయ్య,నరసింహ,జగన్ ఉన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్**



అవగాహన కల్పిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఏఈ

**షాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరూ గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం షాబాద్ మొండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో మండల విద్యుత్ ఏఈ నరేందర్‌తో కలిసి వినియోగదారులకు వివరా లను నమోదు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహజ్యోతి ఫథకాన్ని అరు హ్లైన వారు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మీటర్ రీడింగ్ తీసే సిబ్బందికి బిల్లింగ్ సమయంలో వినియోగదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఫోన్ నెంబర్ సిబ్బందికి తెలియజేసి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## వాలెంటెన్స్ డేను అడ్డుకుంటాం....

**భజరంగ్‌దళ్ విభాగ్ కో-కన్వీనర్ గడ్డం రమేష్....**

**షాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నకిలీ ప్రేమను ప్రోత్సహించే వాలెంటెన్స్‌డేను అడ్డుకుని తీరుతామని భజరంగ్‌దళ్ కో-కన్వీనర్ గూడెం రమేష్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక మాట్లాడు తూ విదేశి విష సంస్కృతిని వీడనాడి భారతీయ విలువలో సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షిస్తామన్నారు. ఫిబ్రవరి 14న వాలెంటెన్స్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రేమ పేరుతో ఆశీలీలతను పెం పొందించి విదేశీ సంస్కృతిని బలవంతంగా రుద్దుతున్న కార్పోరేట్ శక్తుల కుట్రలకు బలికావద్దని యువతకు భజరం గ్దళ్ చూసిం దన్నారు. దేశం కోసం ధర్మం కోసం పరితపించేలా ప్రతి ఒక్కరు జాతీ య వాళ్లను అలవర్చుకోవాలన్నారు. పిబ్రవరి 14 అనేది ప్రేమికుల రోజు కాదని, అమరవీరుల సంస్కరణ దినం అని అభివర్ణించారు.

## మూన్నూరు కాపు కుల మేడ్చల్ మండల కమిటి ఎన్నిక

**మేడ్చల్, ఫిబ్రవరి 11. ప్రభాతరవార్త :** మేడ్చల్ మండల, పట్టణ మున్నూరు కాపు కుల కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. మేడ్చల్ పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసి కమిటి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మండల కమిటి అధ్యక్షు డుగా ఆకుల సురేష్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా బాలగిరి పాండు, సలహదారులుగా ఈశ్వరయ్య. పాండు, సహయ కార్యదర్శులుగా విష్ణు, వెంకటేష్, కోశాధికారిగా గర్థాస్ నరేందర్, కార్యనిర్వహక కార్య దర్శిగా దాత మల్లేష్, యువజన అధ్యక్షుడుగా రాజేష్, ప్రధాన కార్య దర్శిగా నాగరాజు, ఉపాధ్యక్షులుగా సంతోష్, బుజంగంలను ఎన్ను కున్నారు, అదే విదంగా మేడ్చల్ పట్టణ కమిటి అధ్యక్షుడుగా పూర్ణచం దర్‌రావు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా తోట రాజు, ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా రాంగోపాల్, కోశాధికారిగా సాగరాజు, సురేష్, కార్యద ర్శులుగా తిరుమలేష్, మహేష్, రఘురాం, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు వినోద్ కుమార్, ప్రకాష్, విష్ణుజగతి, రమేష్ పాల్గొన్నారు.



### ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

**పెద్దేముల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేవాదాయ, ధర్మదాయ శాఖ పెద్దేముల్ మండలం మంబాపూర్‌లోని శ్రీ మారుతి దేవాలయం, శ్రీ గోపాలక్రిష్ణ దేవాలయాలకు ధర్మకర్తల మండలి ఏర్పాటు (నూతన కమిటీల) కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఈఓ ప్రవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఈఓ ప్రవీన్ మాట్లాడుతూ నూతన కమిటి( ధర్మకర్తల మండలి ) ఏర్పాటు చేయుటకు ఉపకమీషనర్ శాఖ ఆదేశించినట్లు తెలిపారు. ఆసక్తి కలవారు సహాయ కమీషనర్ రంగారెడ్డి జిల్లా కార్యాలయం బొగ్గులకుంట హైద్రాబాద్ నందు సంప్రదించాలని కోరారు.

## యువతపైనే దేశ భవితవ్యం

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



విజేత జట్లకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

**నందిగామ,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** యువతపైనే దేశభవిష్యతు ఆధారపడి ఉందని యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదివి ఉన్నతులుగా ఎదగాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండల కేంద్రంలో గత 15 రోజులుగా జరిగిన ఎన్‌ఎస్‌పి ఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలైన క్రీడాకారుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడం కోసం నందిగామ ఎంపిటిసి 1 యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంద్రపాల్‌రెడ్డి నిర్వహించిన ఎన్‌ఎస్‌పి ఎల్ 7 క్రికెట్ టోర్నమెంట్ అభినందించదగిందన్నారు. ఈ టోర్నమెంట్‌లో పూణే వారియర్ జట్టు కెప్టెన్ సందీప్ విజేతగా నిలిచి విన్నర్ కప్పు అందుకోగా బెంగళూరు జట్టు రన్నర్ కప్పుతో సరిపెట్టుకుంది. అదేవిధంగా నందిగామ విక్టరీ స్పోర్ట్స్ క్లబ్‌పై జయ కేతనం ఎగురవేసిన ప్రెస్ అండ్ పోలీస్ జట్టు కెప్టెన్ ఎర్ర రవికుమార్‌గౌడ్‌కు విన్నర్ కప్ అందజేశారు. ఈ వేడుకల్లో సిడబ్ల్యు సి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లవంశీచందర్‌రెడ్డి మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి మాజీ ఎంపిపి శివశంకర్‌గౌడ్, నందిగామ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ దేపల్లె కుమారస్వామి గౌడ్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల్ల రాంరెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింహులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన జిల్లా స్థాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల కేంద్రంలో డ్రీమ్ లెవన్ టీమ్ సభ్యులు నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లాస్థాయి శేఖర్, విఘ్నేష్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ అదివారం ముగిసింది. గత 20 రోజులుగా 36 టీమ్‌లు తలపడగా ఫైనల్‌కు చేరిన మైలారం కమ్మర్లపల్లి, చిన్నకోడూరు టీమ్‌లు తలపడగా విన్నర్‌గా మైలారం కమ్మర్లపల్లి నిలువగా చిన్నకోడూరు రన్నర్‌గా నిలిచింది. విజేతలకు త్రాజా మాజీ సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, సీనియర్ క్రీడాకారులు హనుమయ్య, వార్డు మాజీ సభ్యులు ఇట్ట బోయిన శేఖర్, నాయకులు నిమ్మల వెంకటేశం, సామల అవినాష్, బీరయ్యల చేతుల మీదుగా విన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.40 వేలు, రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.20 వేల నగదుతోపాటు కప్‌లను అందించారు. టోర్నమెంట్ నిర్వ హించిన ఏయ్య ప్రసాద్, గుడిసె పవన్‌లను అతిథులు అభినందించారు.

## దళిత మహిళలను వివస్త్ర చేసినవారిని కఠినంగా శిక్షించాలి

### పుర్రె ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి ఏరోళ్ల సంజీవయ్య

**కొల్చారం, ఫిబ్రవరి11 ప్రభాతవార్త:** దళిత మహిళలను వివస్త్రను చేసిన ఘటనలో దోషులకు జీవిత ఖైదు విధించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి ఏరోళ్ల సంజీవయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలో ఎమ్మార్పీఎస్ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా మాచరెడ్డిలో రెండు రోజుల క్రితం దళిత మహిళను వివస్త్రను చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో దళితులపై ఎక్కడో ఒక చోట రోజూ దాడులు, వివస్త్రలు, అత్యాచారాలు జరుగుతున్నాయని మండి పడ్డారు. భారత దేశంలో ఇంత పెద్ద చట్టాలు ఉన్నప్పటికీ కూడా ఇలా చేయడం విడ్డూరమని, ఇలాంటి దుండగులను ఎప్పటికీ జైల్లోనే ఉంచాలని డిమాండ్ చేశారు.

### అత్నూర్‌లో ముగిసిన సప్తహా-ఘనంగా శిఖర స్థాపన

#### -డిసిసిబి మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డికి సన్మానం

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని అత్నూర్ గ్రామంలో వారం రోజులగా నిర్వహించిన సప్తహా భజన కార్యక్రమాలు సోమ వారంతో ముగిసాయి. సప్తహా ముగింపును పురస్కరించుకుని గ్రామంలోని ఆలయంలో నంది విగ్రహ ప్రతిష్టాపన, శిఖర ప్రతిష్టాపన పూజలు వైభ వంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మాజీ మాజీ చైర్మన్ ఎం జైపాల్ రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న జైపాల్‌రెడ్డిని ఆలయ కమిటీ బాధ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో శివస్వాములు, మల్చేల్మ సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, న్యాల్‌కల్ మండల మాజీ జడ్పీటిసి సభ్యులు శివాజీ పాటిల్, మాజీ సొసైటీ చైర్మన్ శంకర్‌రెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు ఏక్‌నాథ్‌పాటిల్, ఎంపిటిసి సభ్యులు పురుషోత్తంరెడ్డి, నాయ కులు వేణుగోపాల్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, గోవింద్‌రావు, మోహన్, అఫ్సర్ దిల్‌దార్, శ్రీనివాస్, సాయిపాటిల్, దిలీప్,రాహుల్, పవన్, రమేష్, అనిల్ యాదవ్, సంగమేష్, అరుణ్‌గౌడ్, యాదయ్య పాల్గొన్నారు.

### తాజా మాజీ సర్పంచ్‌లకు ఘనంగా వీడ్కోలు

**మనూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం ఆయా గ్రామాల తాజీ మాజీ సర్పంచ్‌లకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తాజా మాజీ సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లా డుతూ గడిచిన 5 సంవత్సరాల కాలంలో గ్రామాల్లో అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందుజలో ఉండేందుకు సర్పంచ్‌లు అందించిన సహకారం, చేయూత అభినందనీయ మన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సంక్షే మానికి పాటుపడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నియోజకవర్గానికి కొత్త అభివృద్ధి పనులు మంజూరు చేయించి పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు మోహన్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు నాగేందర్‌రావు, మండల కో- ఆప్షన్ సభ్యులు సలీం, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు విఠల్‌రావు, ఎంపి టిసి సభ్యులు రాజు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు నాగప్ప మాలిపటేల్, మాజీసర్పంచ్‌లు విఠల్‌రావు, శివాజీరావు, కవితరెడ్డి, రాజుపాటిల్, నర్సింలు, సంజీవ్, సిద్దు, సుధాకర్, పండరిముదిరాజ్, నాయకులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు నూతన కమిటీ ఏర్పాటుకు ఉత్తర్వుల జారీ



ఉద్దెమర్రిలోని శ్రీఅక్కన్న,మాదన్నల శ్రీవేంకటేశ్వరస్వామి (విష్ణు,శివ) ఆలయం దృశ్యం

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త**

ఉద్దెమర్రిలోని శ్రీ అక్కన్న,మాదన్నల శ్రీవేంకటేశ్వరస్వామి (శ్రీవిష్ణు,శ్రీశివాలయం) దేవస్థానం ట్రస్ట్‌బోర్డు నూతన కమిటీ ఏర్పాటుకు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2024జనవరి 31వ తేదీన ఉత్తర్వులు జారీ అయిన విషయం ఆలస్యంగ వెలుగులోకి వచ్చింది. అయితే నాటి నుంచి 20రోజుల లోపు ట్రస్టు నూతన కమిటీ ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. ప్రొఫ్రార్మా ప్రకారం దేవాదాయ శాఖ సూచనల మేరకు ప్రతిపాదనలు సంబంధితశాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీఅక్కన్న, మాదన్నల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. శ్రీఅక్కన్న, మాదన్నలు నిర్మించిన ఈ దేవాలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రతిష్టించటం నిత్యపూజలు అందుకోవటం జరుగుతుంది. కొన్నేళ్ల నుంచి శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్య పూజలు, ప్రతి ఏటా ఉత్సవాలు, కల్యాణోత్సవం నిర్వహించటం జరుగుతుంది. పూర్వం నుంచి ఉన్న ఈ దేవాలయానికి చారిత్రాత్మక మంచి చరిత్ర ఉంది. దేవాదాయ,ధర్మాదాయ శాఖ నుంచి ఉద్దెమర్రిలోని శ్రీఅక్కన్న,మాదన్నల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి ప్రతి ఏటా ట్రస్ట్ నూతన కమిటీ ఏర్పాటు (నామినేట్) దేవాదాయశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే 2024జనవరి 31వ తేదీన ఉద్దెమర్రిలోని ఈ దేవాలయానికి నూతన ట్రస్ట్ బోర్డు కమిటీని ప్రభుత్వం (దేవాదాయశాఖ) నియమిస్తుందని ఆసక్తి ఉన్న వారు ట్రస్టీ చైర్మన్,సభ్యుల పదవుల కోసం 20రోజుల్లో ధరఖాస్తులు చేసుకోవాలని నిబంధనలు,చట్ట ప్రకారం ప్రొర్మా ఆదారంగ 20రోజుల లోపు పేర్లు డిప్యూటీ కమిషనర్‌కు లేదా అసిస్టెంట్ కమిషనర్ రంగారెడ్డి జిల్లా బొగ్గులకుంటకు పంపాలని దేవాదాయ శాఖ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ నుంచి ఉత్తర్వులు (నోటీసులు) జారీ అయ్యాయి. అయితే ప్రస్తుతం ఉన్న శ్రీఅక్కన్నమాదన్నల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ట్రస్ట్ బోర్డు కమిటీ చైర్మన్, కమిటీ పాలకవర్గం కొనసాగుతుంది. అయితే ప్రస్తుత ట్రస్ట్ కమిటీ ఈ దేవాలయ పాలక వర్గం (ట్రస్టీ కమిటీ) చైర్మన్,సభ్యుల పదవీకాలం ముగింపు 2024 మే15వ తేదీ వరకు ఉన్నప్పటికీ, ముగింపునకు మరో మూడు నెలల పాటు గడువు ఉన్నట్లు, గడువు ఉన్నా ఈ దేవాలయానికి నూతన కమిటీ ట్రస్టీ ఏర్పాటు చేస్తున్నట్లు దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేయటం సందిగ్ధంగ మారింది. ప్రస్తుత ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డి ఈ విషయంపై పేర్కొంటూ తమ కమిటీకి మరో మూడు నెలల గడువు ఉందని, మరీ నూతన కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడినట్లు ఇదీ ఎంత వరకు సబబు అని అయోమయంగ ఉందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి ఆహార్నిశలు అందరి సహకారంతో కష్టపడి పనిచేసినట్లు ఉద్దెమర్రి ఆలయ చైర్మన్ బుచ్చిరెడ్డి తెలిపారు. మరీ రాష్ట్రంలో ప్రభుత్వం మారిందని చేస్తున్నారా..లేక ఏమి తెలియకుండ అర్దం కాకుండ ఉందని అన్నారు. ఇదీ ఇలా ఉండగ మరీ ఇతర దేవాలయాల కమిటీల పదవీకాలం ముగిసినా నూతన కమిటీ ఏర్పాటుకు మరీ ఉత్తర్వులు జారీ కాలేదని దీనిలో మతలబు ఏమిటని అర్థం కాకుండ ఉందని పలువురు వాపోతున్నారు. దేవాదాయశాఖ సంబంధిత అధికారులను ఈ విషయంపై అడిగితే మాత్రం ఉత్తర్వులు జారీ అయినట్లు ఏమి చేయలేమని అంటున్నారని సమాచారం.

అయితే ప్రస్తుత కమిటీ చైర్మన్, సభ్యులు ఈ విషయంపై మాత్రం న్యాయస్థానంను ఆశ్రయించవచ్చని సమాచారం. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ట్రస్ట్ కమిటీకి నూతనంగ కొన్ని పేర్లు పంపటానికి కసరత్తులు కూడ చేస్తున్నట్లు తెలుస్తుంది. గత రెండేళ్ల నుంచి పరిశీలిస్తే మాత్రం శ్రీఅక్కన్న,మాదన్నల శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, విష్ణు, శివుని ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు. ఉద్దెమర్రి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయానికి ట్రస్ట్ నూతన కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వుల జారీ విషయం గ్రామంలో అందరిలోనూ (రాజకీయంగ) చర్చనీయాంశంగ మారింది.

## కష్టపడి చదివితే లక్ష్యాలను సాధించవచ్చు

### ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**హత్నూర ఫిబ్రవరి 11: ప్రభాతవార్త:**

కష్టపడి చదివితే లక్ష్యాలను సాధించవచ్చునని స్థానిక శాసనసభ్యురాలు వాటికి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం హత్నూర మండలం దౌల్తాబాద్‌లో ఎస్‌డిఐఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, కాలేజీ బ్యాగ్‌లు, స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ కార్యాక్రమానికి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతై విధ్యాబివృద్ధికి సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని, దీనిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులలో రాణించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో జడ్పీటిసి అంజనేయులు, ఎంపిపి నర్సింలు, సంస్థ డైరెక్టర్ మోహమ్మద్ అజామ్‌ఖాన్, రసూల్‌ఖాన్, స్థానిక బిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేటకు అవార్డులు

**రామాయంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంట ర్నేషనల్ 320 డి లో భాగమైనటువంటి ఎక్సలెన్స్ రీజియన్ 5 కాన్ఫ రెన్స్ అవార్డ్స్ ప్రోగ్రాం గజ్వేల్‌లోని ప్రజ్ఞా గార్డెన్‌లో శనివారం సాయం త్రం వరకు జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రామాయంపేట స్నేహబంధు చేసిన పలు సేవా కార్యక్రమాలకు 3 అవార్డులు అందుకో వడం జరిగింది. ఈ అవార్డ్స్‌లో భాగంగా ఉత్తమ సేవా కార్యక్రమాలు చేసినటువంటి పలు సేవ కార్యక్రమాలకు కలిపి మూడు అవార్డులు సొం తం చేసుకుంది. అవార్డులను ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు, రీజియన్ చైర్‌పర్సన్ గుడాల రాధాకృష్ణ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాయంపేట స్నేహబంధు లయన్స్ క్లబ్ సభ్యులందరు పాల్గొన్నారు. సభ్యులతో పాటు జోన్ చైర్మెన్ ఐరేని రవీందర్‌గౌడ్‌కు బెస్ట్ జోన్ చైర్మెన్ అవార్డు, బెస్ట్ డి.సి. గా ఎం దీప్‌చంద్‌కు మరియు కోశాధికారిగా గడ్డం గంగారాం కు ప్రత్యేక బహుమతులు లభించాయి. ఈకార్యక్రమంలో వీరితోపాటు డి.సి. వి.దామోదర్‌రావు, కే. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### మంత్రిని సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

**మునిపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాను ఆదివారం మండలంలోని తక్కడపల్లి కాంగ్రెస్ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్, మండల కోశాధికారి నాయకుడి సంగన్న, ఎస్ఎంసి చైర్మన్ గొల్ల శ్రీనివాస్, మైనార్టీ గ్రామ అధ్యక్షులు అఫ్సర్‌మియా, మాజీ సర్పంచ్ కపాటి సంగన్న, కాంగ్రెస్ నాయకులు గొల్ల దత్తు,గోదారం సంగన్న, నాయికోటి సంగన్న పాల్గొన్నారు.

### గోల్డ్ మెడల్ అందుకున్న తండ్రి కొడుకులు

**చేర్యాల,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** 108 సూర్య నమస్కారాలు చేసి తండ్రి కొడుకులు గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఆదివారం వ్యాస మహర్షి యోగా సొసైటీ వారి ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో నిర్వహించిన ఈ పోటీల్లో చేర్యాల పట్టణానికి చెందిన బూనాద్రి కిషన్‌తో పాటు తన పెద్ద కుమారుడు బూనాద్రి మణిదీప్ గోల్డ్ మోడల్ అందుకోగా చిన్నకుమారుడు అక్షిత్ సిల్వర్ మోడల్ అందుకున్నాడు. అనంతరం వ్యాస మహర్షి వారు వారిని సత్కరించి సర్టిఫికెట్ అందించారు.

## సిద్దిపేట స్వచ్ఛ బడి ఒక పుస్తకం

### మున్సిపాలిటీ అధికారుల పనితీరు భేష్

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** జిల్లాలో 5 రోజులుగా పర్యటిస్తున్న సెంట్రల్ సెక్రటేరియట్ సెక్షన్ అఫీసర్స్ 14 మంది బృందం అదివారం సిద్దిపేట పట్టణంలో పర్యటించారు. సిద్దిపేట పట్టణంలోని స్వచ్ఛబడి, మున్సిపల్ కార్యాలయం, మార్కెట్, సివియేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, బుస్సాపూర్ డంపింగ్ యార్డు,డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు మున్సిపల్ అడి షనల్ కమిషనర్ మల్లికార్జున్ సిద్దిపేట స్వచ్ఛ బడిలో సిద్దిపేట అభివృద్ధిని ప్రొజెక్టర్ ద్వారా క్షుణంగా వివరించారు. స్వచ్ఛ బడిలో తెలుసుకున్న విషయాలకు, స్వచ్ఛబడిని సందర్శించడం సంతోషంగా ఉందని కేంద్ర అధికారుల బృందం కితాబిచ్చారు. సిద్దిపేట స్వచ్ఛబడి ఒక పుస్తకం లాంటిదన్నారు. సిద్దిపేటలో పర్యటించడం సంతోషంగా ఉందన్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, కౌన్సిలర్ దీప్తి నాగరాజు, డిఆర్‌డిఎ అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### హత్నూర తహసీల్దార్, ఎంపిడిఓ బదిలీ

**హత్నూర, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఎంపిడిఓ శారదాదేవి, తహసి ల్దార్ సంధ్యలు బదిలీ అయ్యారు. బదిలీలకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీచేసింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టి లో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తహసిల్దార్,ఎంపిడిఓల బదిలీల లో భాగంగా జరిగినట్లు అధికారులు పెర్కోంటున్నారు. శాసనసభ్య ఎన్ని కలముందు వచ్చిన తహసిల్దార్ సంధ్య వికారబాద్‌కు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఇంకా ఎవరిని నియమించలేదు. 2 సంవత్సరాలపాటు పనిచేసిన ఎంపిడిఓ శారదాదేవి నల్గొండ జిల్లాకు బదిలీ అయ్యారు.

### ఫయాజ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**సంగారెడ్డి ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** జహీరాబాద్‌పట్టణంలోని ఫయాజ్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ఆదివారం కాంగ్రెస్ నాయకులు గౌసొద్దిన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను మాజీ మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాలనీ వాసులకు అందేలా కృషి చేయాలని కాలనీ నాయకులకు సూచిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### ఏఎస్ఐగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌గౌడ్

**సిర్గాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** సిర్గాపూర్ పోలీసు ఠాణాలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌గౌడ్ ఏఎస్ఐగా పదో న్నతి పొందారు. నియోజకవర్గ కేంద్రమైన నారాయణఖేడ్‌లోని డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి వెంకట్‌రెడ్డి ఏఎస్ఐగా పదోన్నతి పొందిన రవీందర్‌గౌడ్‌కు సింగిల్ స్టార్ తొడిగి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

### బిజెపి మండల అధ్యక్షుడిగా రాజశేఖర్ పాటిల్

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా రాజశేఖర్‌పాటిల్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. పదవీ బాధ్యతలు అందుకున్న రాజశేఖర్‌పాటిల్ మాట్లా డుతూ తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి, అందుకు సహకరించిన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప,నారాయణఖేడ్ అసెంబ్లి కన్వీనర్ రజనీకాంత్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మునిపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన అందిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం మునిపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేసి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ రెసిడెన్షియల్ కళాశాలకు కేటాయించిన స్థలలను పూర్తి సర్వే చేసి బౌండరీలు నిర్మించాలన్నారు. అదనపు గదులు, మరమ్మత్తులు, ప్రహారి గోడ, గేటుల ఏర్పాటుకు, క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు తయారు చేయాలని సంబంధిత అధికారులు సూచించారు. కంకోల్‌లో 2.50 కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి శంకుస్థాపన చేశారు. పిహెచ్‌సి ఏర్పాటుతో 16 గ్రామాల ప్రజలు వైద్యం అందుకోగలుగుతారన్నారు. దసరా పర్వదినం లోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తే డాక్టర్లు, నర్సులు, సిబ్బందిని నియమించుకుందామన్నారు. పెద్దచెల్మెడలో 4.35 కోట్లతో నిర్మించనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. తాటిపల్లిలో కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో 37లక్షల రూపాయలతో చేపట్టనున్న రూఫ్, బాత్‌రూంల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిఇఓ వెంకటేశ్వర్లు, టిఎస్ఈ డబ్ల్యు ఐడిసి ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డిఓ రవీదర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రి దేవి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంపిపి, జడ్పీటిసి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పుల్లూరు బండ క్షేత్రం మరింత అభివృద్ధి చేస్తా

#### ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

పుల్లూరు నరసింహ స్వామి గొప్ప మహిమన్వా హితం కలిగినదేవుడని..పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహ స్వామి స్వయంగా వెలిశాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు.సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయ బండజాతర ఉత్సవా లలో భాగంగా ఆయన అదివారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లూరు బండ క్షేత్రాన్ని రూ.మూడున్నర కోట్లతో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామ న్నారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, అధ్యాత్మికంగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లాలో 459 అలయాల్లో ఉన్న పూజారులకు దూప దీప నైవేద్యం కింద రూ.6 వేల నుంచి 10 వేలకు పెంచమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్చకులకు జీతాలు లేవు..దూప దీప నైవేద్యం కింద రూ.12 వేలు ఇస్తామని చెప్పారు కానీ అమలు చేయడంలేదన్నారు. అసెంబ్లీలో దూప దీపనైవేద్యం కింద కాంగ్రెస్ ప్రభు త్వం ఇస్తామన్న రూ.12 వేలు ఇవ్వాలని మాట్లాడతా నని తెలిపారు.

6 నెలల వేతనాలు వెంటనే చెల్లిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు సిద్దిపేటలో కెసిఆర్ సీజన్-3 క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు హరీష్‌రావు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే సిద్దిపేటలో అదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సూర్య నమస్కారాల పోటీల్లో విజేతలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అభినందించారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమం లో విజేతలకు చెక్కులను, మెడల్స్, జ్ఞాపకలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవాపూర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

సిద్దిపేట రూరల్ మండలపరిధిలోని రాఘవాపూర్ గ్రామ శివారులో ఇటీవల జరిగిన హత్య కేసును పోలీసులు ఛేధించారు. సిద్దిపేట రూరల్ సీఐ ఎం. శ్రీను ఆదివారం అందించిన వివరాలు ఇలాఉన్నాయి. రాఘవాపూర్ గ్రామ శివారులో ఇటీవల గుర్తు తెలి యని వ్యక్తి మృతదేహం లభించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించగా నింది తులు దొరికారని తెలిపారు. సొంత కొడుకు, తమ్ముడు కలిసి మంత్రాలు చేస్తున్నాడని అనుమానంతో సిరి సిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామా నికి చెందిన నిమ్మ భూమయ్య(56)ను హత్య చేసి నట్లు తెలిపారు. తమ్ముడు నిమ్మ కనకయ్య, కుమా రుడు నిమ్మ ప్రవీణ్‌లు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిమ్మ భూమయ్యను హత్య చేసినట్లు అంగీకరించి నట్లు తెలిపారు. కనకయ్య కుటుంబ సభ్యులు గత కొన్ని రోజుల నుంచి ఆరోగ్యం బాగా ఉండడం లేదని తెలిపారు. భూమయ్య మంత్రాలు చేశాడన్న నేప థ్యంలో కనకయ్య కక్ష పెంచుకున్నట్లు తెలిపారు. భూమయ్య తల్లికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో ప్రవీణ్, భూమయ్య కలిసి నామాపూర్‌లోని కనకయ్య ఇంటికి తన తల్లిని చూడడానికి ఇద్దరు కలిసి సిద్దిపేట నుంచి వెళ్లినట్లు తెలిపారు. అక్కడికి వెళ్లిన తర్వాత గొడవలు జరగడంతో కనకయ్య, ప్రవీణ్‌లు కలిసి భూమయ్యను చంపాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. పురుగుల మందు కొనుగోలు చేసి కనకయ్య రెండు బీర్లు, ఓసీ అఫ్ బాటిల్ తీసుకొని బండి మీద నామాపూర్ నుంచి సిద్దిపేటకు బయలు దేరారని వివరించారు. రాఘవాపూర్ గ్రామ శివారు లోకి రాగానే పిట్టలవాడ పక్కన పంట పొలంలో ముగ్గురు కలిసి మద్యం సేవించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రవీణ్ మద్యంలో పురుగుల మందు కలిపి ఇచ్చినట్లు చెప్పారు. అది తాగిన భూమయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లగా కుమారుడు, తమ్ముడు కలిసి టవాలతో మూతి, మెడపైన గట్టిగా నొక్కి చంపినట్లు తెలిపారు..ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు భూమయ్య ముఖం, శరీంపై అక్కడే గడ్డివేసి నిప్పంటించినట్లు తెలిపారు. అనంతరం నిందితులు కనకయ్య, ప్రవీణ్ బండిపై నామాపూర్ వెళ్లిపోయినట్లు తెలిపారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. మంత్రాలు, తంత్రాలు అంటూ మూఢ నమ్మకాలతో గ్రామాలలో కక్షలు పెంచుకొని వ్యక్తు లను దారుణంగా చంపడం సరికాదన్నారు. అరోగ్యం బాగలేకపోతే పెద్ద పెద్ద అసుపత్రులు ఉన్నాయని వివరించారు. సమావేశం లో రూరల్ ఎస్ఐ కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

### బోరంచ పోచమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

**మనూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని బోరంచ గ్రామంలో భక్తులతో నిత్యపూజలందుకుంటున్న బోరంచ నల్లపోచమ్మను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

### ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తా

#### -మంత్రి దామోదర్ రాజనర్సింహా

**మునిపల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రజల కోరిక మేరకు ప్రకటించారు. ఆదివారం మండలానికి చేరుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహాను గ్రామస్థులు సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద కమ్యూనిటీ భవనం, ప్రహారిగోడ నిర్మాణాలకు నిధులు మంజూరు చేయలని మంత్రి దృష్టికి తేగా మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరయ్యేలా చూస్తానని మంత్రి హామి చేసినట్లు ప్రధాన కార్యదర్శి అతినవరం పరమేశ్వరరావు తెలిపారు.

## వనదుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లా పాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయం అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగింది. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం సమర్పించి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఆలయ ఈఓ మోహన్‌రెడ్డిలు ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్‌లతో కలిసి తగు చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశారు.

**దుర్గమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే...**

ఏడుపాలయ వనదుర్గ భవాని మాతను ఆదివారం దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు రఘునందన్‌రావుకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ సిబ్బంది మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ప్రసాదాన్ని అందచేశారు.బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేచపల్లిలో పౌరహక్కుల సంఘం నేత అరెస్ట్

**హుస్నాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఉమ్మడి కరీంపగర్ జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో పౌరహక్కుల సంఘం జిల్లా కోశాధికారి పోగుల రాజేశంను ఆదివారం ఉదయం తన ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి తీసుకెళ్లారని అతనని ఎలాంటి ప్రాణహాని లేకుండా వదిలిపెట్టాలని ప్రగతిశీల యువజన సంఘం నాయకులు సంతోష్ డిమాండ్ చేశారు.ఈ దాడి సమయంలో వారు తీసుకువచ్చిన వాహనాల్లో తన భార్య కూడా వెళితే మార్గమధ్యలో ఆపి తనపై చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కేసులున్నాయని చెబుతూ రాజేశం బార్యను దింపి వెళ్ళారని వివరించారు.ఈ విషయంపై ఇది పక్కా పోలీసులు అరెస్ట్ చేసి తీసుకువెళ్ళారని తెలిసందని అతడిని వదిలి పెట్టాలని సంతోష్ డిమాండ్ చేశారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కొట్టుకుంటూ తీసుకువెళ్ళడాన్ని సంతోష్ తీవ్రంగా ఖండించారు.

## భక్తులతో కిటకిటలాడిన మల్లన్న సన్నిధి

**కొమురవెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**

భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలసిల్లుతున్న కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం అదివారం భక్తులతో కిటకిటలాడింది. 4 అదివారం భక్తులు వేలాది తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి మొక్కులు చెల్లించుకోవడానికి భక్తులు శనివా రం నాడే స్వామి వారి సన్నిధికి చేరుకున్నారు. అదివారం వేకువ జామునే కోనేటిలో పవిత్ర స్నానం అచరించి స్వామి వారి దర్శనం కోసం క్యూలైన్‌లో బారులు తీరారు. స్వామి వారిని దర్శించుకొని కొరికలు తీర్చలంటూ వేడుకున్నారు. అలాగే భక్తులు ప్రత్యేక పూజలు, కేశఖండన, నజరు, మహాండప, చిలుక పట్నం, బోనం, టెంకాయలు, హుండీలో కానుకలువేసి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గంగరేగు చెట్టు వద్ద ముడుపులు, సంతానం కలగాలని ఒల్లు బండ పూజలు, రాతిగీరల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనానికి 35 వేలకు పైగా భక్తులు తరలివచ్చినట్లు అలయ ఈవో బాలాజీ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలయ కమిటీ, అధికారులు తగు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో అలయ పునరుద్దరణ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ అర్చకులు, ఒగ్గు పూజారులు అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, హుస్నాబాద్ ఏసీపీ సతీష్ అధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

### మజిద్-ఈ రుఖయ్యను ప్రారంభించిన ఎంపి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలోని మూసానగర్ కాలనీలో కొత్తగా నిర్మించిన మజిద్-ఈ రుఖయ్యను ఆదివారం ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో టిఎస్ ఎస్‌సి కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, టిఎస్ ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, మాజీ ఆత్మకమిటి చైర్మన్ రామకృష్ణారెడ్డి, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

### ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

**చేర్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఒక సీసీ కెమెర 100 మంది పోలీసులతో సమానమని చేర్యాల సిఐ శ్రీను తెలిపారు. ఆదివారం చేర్యాల పట్టణంలోని వివిధ షాపుల యజమానులతో సిఐ మాట్లాడుతూ నేరాలను తగ్గించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయని సూచించారు. ప్రతి కాలనీతోపాటు మెయిన్‌రోడ్డు సమీపంలో షాపు యజమానులు సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్న చోట దొంగ తనాలు జరిగే అవకాశం ఉండదని, ఎవరైనా ఏదైనా నేరం చేయాలంటే సీసీ కెమెరాలను చూసి భయపడతారని సూచించారు. కెమెరాలు ఏర్పాటు చేసుకున్న వ్యాపారస్థులు ప్రతిరోజు వాటిని ఎలా పని చేస్తునాయో మానిటర్ చేయాలని సూచించారు. ఆయనతో ఎస్సై దామోదర్, సిబ్బంది ఉన్నారు.

**తాడూరు గ్రామ ప్రజలకు సీసీ కెమేరాలపై అవగాహన సదస్సు...**

చేర్యాల మండలం తాడూరు గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు సీసీ కెమోరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిఐ శ్రీను, ఎస్సై దామోదర్, కానిస్టేబుల్లు పాల్గొన్నారు.